**CPS** (Contributory Pension Scheme) మరియు GPS (Guaranteed Pension scheme) మధ్య తేడా మీరే గమనించండి

| CPS | GPS |
|---|---|
| CPS లో పెన్షన్ అనే పదం లేదు. కేవలం Annuity - అది కూడా అనిశ్చితి తో కూడుకున్నది . | GPS అనేది గ్యారెంటీతో కూడి పెన్షన్. |
| రిటైర్డ్ ఉద్యోగి చివరినెల బేసిక్ జీతంలో సుమారు 20% మాత్రమే Annuity గా వచ్చే అవకాశం. అదికూడా సర్వీస్ సమయంలో మరియు రిటైర్ అయ్యాక ఉన్న వడ్డీరేట్లమీద, స్టాక్‌మార్కెట్ హెచ్చుతగ్గులమీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ 20శాతం కన్నాకూడా తగ్గే అవకాశం ఉంటుంది. | రిటైర్డ్ ఉద్యోగి చివరినెల బేసిక్ జీతంలో 50% కచ్చితంగా అందుతుంది. మార్కెట్‌లో హెచ్చుతగ్గులు, వడ్డీరేట్లు తగ్గడం లాంటి సమస్యలతో GPS కుఎలాంటి సంబంధం లేదు. |
| రిటైర్ అయిన ఉద్యోగి చివరినెల బేసిక్ జీతం రూ.1లక్ష అయితే వచ్చే annuity కేవలం రూ.20వేలు మాత్రమే. అది కూడా వడ్డీరేట్లమీద, స్టాక్‌మార్కెట్ హెచ్చుతగ్గులమీద ఆధారపడి ఉంటుంది. | రిటైర్ అయిన ఉద్యోగి చివరినెల బేసిక్ జీతం రూ.1లక్ష అయితే కచ్చితంగా రూ.50వేలు పెన్షన్‌గా అందుతుంది. |

| | |
|---|---|
| ద్రవ్యోల్బణం వల్ల పెరిగే జీవన వ్యయాన్ని దృష్టిలోపెట్టుకోలేదు. Annuity తప్ప వేరే ఏ విధమైన సదుపాయం లేదు. ద్రవ్యోల్బణం ఆధారిత డీఆర్ (Dearness Relief) లకు ఇందులో అవకాశమే లేదు.. | ద్రవ్యోల్బణం కారణంగా పెరిగే జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి 6 నెలలకోసారి ద్రవ్యోల్బణ ఆధారిత డీఆర్ (Dearness Relief) ఇస్తారు. ద్రవ్యోల్బణం వల్ల నష్టపోకుండా, ద్రవ్యోల్బణంతో ఆధారిత డీఆర్‌లు ఇవ్వడంవల్ల పెన్షన్ ప్రతి ఏటా పెరుగుతూ పోతుంది. తద్వారా రిటైర్ అయిన ఉద్యోగుల జీవన ప్రమాణాలకు భరోసా ఉంటుంది. |
| 62 ఏళ్లకు ఉద్యోగి రిటైర్ అయ్యారనుకుంటే... రిటైర్మెంట్ సమయం లో వచ్చిన Annuity, ఉద్యోగి చనిపోయే వరకు పెరిగే అవకాశం లేదు. అది మరో 20 ఏళ్లు కావచ్చు లేదా 30 ఏళ్లు కావచ్చు. | 62 ఏళ్లకు ఉద్యోగి రిటైర్ అయ్యారనుకుంటే, చివరినెల బేసిక్ జీతం రూ.1లక్ష అనుకుంటే, అందులో సగం రూ.50వేలు పెన్షన్‌గా అందుతుంది. ఇది ప్రతిఏటా పెరిగి 20 ఏళ్ల తర్వాత, ద్రవ్యోల్బణ ఆధారిత డీఆర్‌ల (సుమారుగా సంవత్సరానికి 6%)కారణంగా వచ్చే పెన్షన్ రూ.1.10లక్షల పైనే ఉంటుంది.<br>ప్రతి సంవత్సరానికి సుమారుగా 3,000 చొప్పున వృద్ధి ఉంటుంది. |
| గ్యారంటీ పెన్షన్ కాకపోవడంవల్ల రిటైర్ అయిన ఉద్యోగికి Annuity ఎంత వస్తుందీ అన్నదానిపై స్పష్టతలేదు. | పెన్షన్ విషయంలో పూర్తి గ్యారెంటీ ఉంటుంది. తనకు పెన్షన్ ఎంత వస్తుందీ అన్నది ఉద్యోగికి ముందుగానే తెలుస్తుంది. వారి ఆర్థిక ప్రణాళికను రూపొందించుకునేందుకు ఇది దోహదపడుతుంది.. |

| | |
|---|---|
| ప్రతి ఉద్యోగి నెలకు 10% జమచేయాలి. అంతేమొత్తాన్ని ప్రభుత్వం జమచేస్తుంది. | ఇందులో కూడా ఇదే కొనసాగుతుంది. GPS అమలుకు ఎంత ఆర్థిక భారమైనా ప్రభుత్వమే భరిస్తుంది. ఇంతకుమించి ఉద్యోగి ఒక్కరూపాయికూడా అదనంగా చెల్లించాల్సిన అవసరంలేదు. |